స్కెచ్

# పరివర్తన

సాత్యకిరావు

జెనోవా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్నప్పుడు రెండుపార్టీలేర్పడినవి. ఒకటి పేదల (ప్రజా) పార్టీ, రెండవది ధనికుల పార్టీ. ఉబర్టో అనే ఒక పేద వ్యక్తి తన శక్తిసామర్థ్యాలవల్ల, ధనికపార్టీ నణగద్రొక్కి నాయకత్వం సంపాదించాడు. ఆ విధంగానే కొన్ని సంవత్సరాలు ఫస్టు మేజస్ట్రేటుగా అధికారం చెలాయించాడు.

కొన్నిసంవత్సరాల తర్వాత ఎడార్నో అనే ధనికపార్టీలోని వ్యక్తి పెద్ద విప్లవం లేవదీసి ప్రజాపార్టీ నణగద్రొక్కాడు. ఉబర్టోను పదవినుంచి తీసేసి తానే మేజస్ట్రేటు పదవిని అలంకరించాడు. ఎడార్నో గర్విష్ఠి, పొగరుబోతూ. ఉబర్టో ఆస్తి నంతా లాక్కున్నాడు. దేశద్రోహ నేరమాపాదించి దేశబహిష్కరణ గావించాడు. ఇంతచేసినా ఉబర్టోకేమీ కష్టం కలుగలేదు; కాని ఆ శిక్ష విధించేటప్పుడు ఎడార్నో, ఉబర్టోను చాలా నీచంగా, హీనంగా మాట్లాడాడు. "నువ్వు ఒక సామాన్య కూలికుటుంబంలో పుట్టి మామీద అధికారం చెలాయించుదామనుకొన్నావా? ఫో! నువ్వు ఏస్థితిలోనుంచి యీ అధికారంలోకి వచ్చావో ఆ స్థితిలోకి వెళ్ళిపో! అసలు నీకీ శిక్ష చాలదు. దేశ బహిష్కరణే కాదు, నిన్నేంచేసినా పాపంతీరదు. అయినా దయతో వదిలిపెడ్తున్నాను. వెళ్ళిపో!" అని నోటికివచ్చినట్లల్లా అన్నాడు.

ఆ మాటలకు ఉబర్టో చాలా బాధపడ్డాడు. "ఇంత నీచంగా మాట్లాడి దేశ బహిష్కరణకన్నా ఉరికంబంమీద వ్రేలాడదీయటం చాలా మంచిది. మంచిచెడ్డలు, పరువుప్రతిష్ఠలు ధనములోను, పదవుల్లోను లేవు. మానవుడికి కావలసింది కీర్తి! గౌరవనీయమైన మేజస్ట్రేటుగారూ! ఇంత నీచంగా మాట్లాడిన మీరేనాటికైనా పశ్చాత్తాప పడక మానరు. మీ ఆజ్ఞప్రకారంగా ఈరోజే వెళ్ళిపోతున్నాను." అని ఉబర్టో జెనోవా వదిలి వెన్నిస్ స్టేట్‌లోని టునీష్ చేరుకొన్నాడు.

"బాగుపడేవాడు ఎక్కడున్నా బాగుపడతాడు. చెడిపోయేవాడెక్కడున్నా చెడిపోతడని" అన్నట్టుగా ఉబర్టో టునీష్‌లో వ్యాపారం చేయసాగాడు. ఆవ్యాపారం బాగా కలిసివచ్చింది టునీష్‌లో లక్షాధికారని పేరుమ్రోగాడు ధనంతోపాటే అతని దానధర్మాలు కూడా పెరి[గి]నవి. అడిగినవారికి లేదనేవాడుకాదు. టునీష్‌లో అతనికెంతోమంది స్నేహితులు ఏర్పడ్డారు. జెనోవాలోకన్నా ఇక్కడ పలుకుబడి ఎక్కువయింది

ఒకరోజున ఒక స్నేహితుని ఇంట్లో బందీగా కొంతమంది బానిసలను చూశాడు. వారందరిలోనూ ఒకేఒక వ్యక్తి ఉబర్టో నాకర్షించాడు. ఆ బాని[స] నిజంగా బానిస వంశానికి చెందినట్లుగా లేడు. అత[ని] రూపురేఖలనుబట్టి గొప్పవంశానికి చెందినవాడుల[ా] కనబడుతున్నాడు. "నువ్వెవరవు?" అని మెల్లిగా అతన్నడిగాడు.

అతనిలా అన్నాడు: "నేను ఒక గొప్పింటిబిడ్డనే ఒకరోజున సముద్రంమీద ప్రయాణం చేస్తుండగా కొంతమంది ఓడదొంగలు బానిసలతోపాటు నన్ను కూడా పట్టుకొన్నారు. తరువాత నేను బాని[స] కానని తెలుసుకొన్నారు. నన్ను అమ్మితే ఎక్కు[వ] డబ్బు వస్తుందని తెలుసుకొన్నారు. నా రూపేణా బాగా డబ్బు గుంజుకోవచ్చుననుకొన్నారు. నేను జెనోవాలోని మేజస్ట్రేటు కొడుకుని. నా పేరు చిన్న ఎడార్నో" అని అన్నాడు. ఉబర్టో ఆశ్చర్య[ ]పోయాడు. తన బద్ధశత్రువైన ఎడార్నో కొడుకనేసరికి ఎడార్నోమీద పగ తీర్చుకోవాలనిపించింది. బానిసల యజమానిదగ్గరకు వెళ్ళి ఫలానా బందీ కావాలని అడిగాడు. పదివేలిస్తే యిస్తానన్నాడు. వారుకోరిన మొత్తాన్నిచ్చి ఎడార్నోన వదిలించాడు.

చిన్న ఎడార్నో కిదంతా కలగావుంది. ఇక
న జీవితంలో విముక్తే లేదనుకొన్నాడు. కాని
ధ్యన యీ వ్యక్తెవరో వచ్చి బానిస శృంఖలాలు
డగొట్టేశాడు. ఉబర్టో చిన్న ఎడార్నోను తన
యింటికి తీసుకెళ్ళి గౌరవంగా చూసాడు. తన
స్వంతబిడ్డలా కాపాడాడు.

పదిరోజులు గడచినతరువాత చిన్న ఎడార్నో
న తల్లిదండ్రులదగ్గరకు పోతానన్నాడు. దారి
ర్చులకుగాను సంచినిండా ధనం పోసి, ఒక
శ్రాన్నికూడా యిచ్చాడు.

"నన్ను ఆపదనుంచి కాపాడిన మీపేరేమిటో
చెప్పండి!" అని చిన్న ఎడార్నో అడిగాడు.

"నాపేరు నీకు తెలియకపోయినా మీ
నాన్నకు బాగా తెలుసు. యీ ఉత్తరాన్ని మీ
నాన్నకివ్వు!" అని ఉబర్టో ఒక ఉత్తరాన్ని చిన్న
ఎడార్నోకిచ్చాడు.

వారిద్దరకూ పెద్దగా పరిచయం లేకపోయినా
యీ పదిరోజుల పరిచయమే వారికి పది సంవత్స
రాలుగా వుంది. ఒకరినొకరు విడిచి వెళ్ళడమంటే
చాలా కష్టంగా వుంది. వియోగాన్ని భరించలేక పర
స్పరం కన్నీటిధారలచేసంతాపాన్ని తెల్పుకొన్నారు.

ఎడార్నో తన కొడుకిక తనకు లభ్యంకాడని
నిరాశ జెందాడు. అకస్మాత్తుగా చిన్న ఎడార్నో
కంటబడేసరికి అపరమితానందం కలిగింది. కౌగ
లించుకొని కన్నీరుకార్చాడు. అక్కున జేర్చు
కొని ముద్దాడాడు.

"చెప్పు బాబూ? నేనెవరికి ఋణపడి వున్నాను?
నన్ను ఆపదనుంచి కాపాడిన పుణ్యాత్ముడెవరు?
వారి ఋణమెలా తీర్చుకోవాలి? త్వరగా చెప్పు
బాబూ!" అని ఎడార్నో అడిగాడు.

చిన్న ఎడార్నో ఏమీ మాట్లాడకుండా
"ఇదిగో! యీ ఉత్తరంలో అన్ని సంగతులూ
వున్నయ్! చదువుకో!" అని ఉత్తరాన్ని తండ్రి
చేతికిచ్చాడు.

ఎడార్నో వణుకుతున్న చేతుల్తో దాన్ని
విప్పాడు, దానిలో యిలావుంది. "నీవెవరివైతే
నీచంగా తూలనాడి దేశబహిష్కరణ గావించావో
ఆవ్యక్తి ఆరోజునే నీతో అన్నాడు. 'నీవెప్పు
డైనా దీనికి పశ్చాత్తాప పడతావు అని.' కాని
యీ రోజున నీ ఒక్కగానొక్క కొడుకుని కాపా
డిందికూడా అతనే! నీచే దేశబహిష్కరణ
పొందిన, ఉబర్టో" అని వుంది.

ఎడార్నో చేతిలోనుంచి కాగితం జారి కింద
పడిపోయింది. మొఖంలో కళలు మారిపోయినవి.
కళ్ళల్లోని క్రూరత్వము దైన్యంగా మారిపోయింది.
అతని రాతి హృదయం మంచుగడ్డలా కరిగి
పోయింది. తండ్రిలోని మార్పుజూసి కొడుకాశ్చర్య
పోయాడు. అసలు సంగతేమిటని తండ్రి నడిగాడు.
తండ్రి అంతా చెప్పాడు. తన క్రూరత్వానికి సిగ్గు
పడ్డాడు.

ఎడార్నో తాను చేసిన తప్పుకు పరిహారంగా
ఉబర్టోమీద వున్న దేశబహిష్కరణ నేరం తీసే
సాడు. ఉబర్టోవచ్చి హాయిగా జెనోవాలో వుండ
వచ్చునని పత్రికలద్వారా ప్రకటన చేసాడు.
ఎడార్నో లోనిమార్పుకు ఉబర్టో సంతసించి తిరిగి
జెనోవావచ్చాడు. అంతేకాకుండా బద్ధవైరులైన
వారిద్దరూ మంచి స్నేహితులుగా మారిపోయారు.
వారిలోని యీ పరివర్తనకు జెనోవాలోని వారం
దరూ సంతసించారు.

(ఆంగ్ల కథ ఆధారంగా)

---

"సమాజ నిర్మాణం నేడు ఎంతో గజిబిజిగావుంది. ఒకవర్గ శ్రేయస్సు మరొకవర్గ శ్రేయస్సుతో సంఘర్షించి గందరగోళ పరిస్థితి ఏర్పడుతోంది. ఒకవర్గం వాని శ్రేయస్సుకు ఒకపార్టీని, రెండుపార్టీలను లేక డజనులకొద్ది పార్టీలను కలిగి యుండవలసిన స్థితి ఏర్పడింది...రానురాను మన ప్రపంచం అనేక చిన్న పార్టీలు గాను ఒకప్పుడు సమైక్యతతోను, మరొకప్పుడు విభేదములతోను నిండిపోతూంది. ప్రపంచములో విస్పష్టమైన అభిప్రాయ భేదములుగల పెద్దపక్షములు తగ్గిపోతున్నాయి."—బార్బరా ఊటాన్.